శ్రీను ఆత్మహత్య కేసులో నలుగురి రిమాండ్

పాలకుర్తి, అక్టోబర్ 20: లకావత్ శ్రీను ఆత్మహత్య కేసులో నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య తెలిపారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మృతుడి సోదరుడు లకావత్ సోమన్న ఫిర్యాదు మేరకు గుగులోత్ హుస్సేన్, గుగులోత్ విజయ, మాలోత్ వినోద్, మాలోత్ మంగ్తిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. భూక్య మహేశ్‌ను జువైనల్ హోమ్‌కు తరలించామని చెప్పారు. నునావత్ గణేశ్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. శ్రీను ఆత్మహత్య కేసులో నిందితులను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. సమావేశంలో సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, ఎస్సై ఎం లింగారెడ్డి ఉన్నారు.

నిందితుల అరెస్ట్ చూపుతున్న ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ గట్ల మహేందర్‌రెడ్డి

శ్రీను కుటుంబంతో పోలీసుల రాజీ!

- రూ.5లక్షలకు కుదిరిన ఒప్పందం
- కుటుంబ సభ్యులకు రూ.3లక్షల అప్పగింత

పాలకుర్తి, అక్టోబర్ 20: పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఆత్మహత్య చేసుకున్న లకావత్ శ్రీను కుటుంబ సభ్యులతో పోలీసులు రాజీ కుదుర్చుకున్నట్లు తెలిసింది. శ్రీను మృతదేహంతో పోలీస్‌స్టేషన్ ముందు ధర్నా చేస్తామని, చితిపేర్చి దహనం చేస్తామని కుటుంబ సభ్యులు, మేకల తండావాసులు, గిరిజన ప్రజా సంఘాలు ఐదు గంటల పాటు ధర్నా, రాస్తారోకో చేసిన విషయం తెలిసిందే. దీంతో పోలీసులు జనగామ డీసీపీ రాజ మహేంద్రనాయక్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి బమ్మెర పెద్దతండా బీ గ్రామ పంచాయతీలో కుటుంబ సభ్యులు, గిరిజన పెద్దల సమక్షంలో రాజీ కుదుర్చుకున్నట్లు సమాచారం. రూ.5లక్షలకు రాజీ కుదుర్చుకోగా అందులో రూ.3లక్షలను మృతుడు శ్రీను కుటుంబ సభ్యులకు అప్పగించారని, మిగతా రూ.2లక్షలు రెండు రోజుల్లో ఇస్తామన్నట్లు విశ్వసనీయ సమాచారం.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకుడు మదార్

మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని రద్దు చేయాలి

పాలకుర్తి, అక్టోబర్ 20: నిబంధనలకు విరుద్ధంగా నియమించిన జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రజా సంఘాల నాయకుడు ఎదునూరి మదార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీ ఏ వర్గానికి రిజర్వ్ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా బీసీ డీ యాదవ వర్గానికి చెందిన శివరాజ్‌ను చైర్మన్‌గా నియమించారని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు రిజర్వేషన్లను తుంగలో తొక్కారని అన్నారు. దీనిపై మార్కెటింగ్ ప్రిన్సిపాల్ సెక్రటరి, కలెక్టర్, ఇన్‌చార్జ్ మంత్రి, జిల్లా మంత్రులకు ఫిర్యాదు చేస్తామన్నారు. మేదర సంఘం మండల అధ్యక్షుడు రేపాల అశోక్, నాయీబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు గొల్లపల్లి సోమశేఖర్, కృష్ణ, వెంకన్న పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ ఆత్మహత్య

విజయ్ (ఫైల్)

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 20 : మండలంలోని తాటికొండకు చెందిన ఆటోడ్రైవర్ మారపాక విజయ్(36) కడుపునొప్పి భరించలేక ఆదివారం ఆత్మహత్య చేసుకున్నాడు. సీఐ జి.వేణు తెలిపిన వివరాల ప్రకారం.. అతడు కొద్ది రోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడని, ఆదివారం తెల్లవారుజామున కడుపునొప్పి భరించలేక ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య సంపూర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్లు సీఐ తెలిపారు. నిరుపేద ఆటోడ్రైవర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్దార్ సర్వాయి పాపన్న ఆటో యూనియన్ అధ్యక్షుడు మారపాక కుమార్, ఉపాధ్యక్షుడు నరేష్, గౌరవ అధ్యక్షుడు ఎండీ సాజిద్ కోరారు.

బచ్చన్నపేట : మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

లింగాలఘనపురం: మండల కేంద్రంలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

'రైతు భరోసా'పై కాంగ్రెస్ మోసం

- రూ.15వేలు ఇస్తామని ఎన్నికల్లో హామీ
- రైతులను ముంచిన రేవంత్ సర్కారు
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు
- సీఎం దిష్టిబొమ్మల దహనం

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 20 : రైతు భరోసా పథకం ద్వారా ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి రైతులను మోసం చేయడంపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా వ్యాప్తంగా సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని జాతీయ రహదారిపై పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రైతు బంధు పథకం ద్వారా ఎకరాకు రూ.5వేల చొప్పున రెండు పంటలకు రూ.10వేలు ఇచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు బరోసా పథకం ద్వారా ఎకరాకు రూ.15వేలు ఇస్తామని ఎన్నికల్లో రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. వెంటనే రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు రూ.15వేలు, మృతిచెందిన రైతులకు రైతుబీమా అందించాలని డిమాండ్ చేశారు. మాజీ జడ్పీటీసీ రవి, కుడా మాజీ డైరెక్టర్ ఆకుల కుమార్, మాజీ సర్పంచ్‌లు సురేష్, కే.సోమిరెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ చందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పొన్నం రంజిత్, కనకం గణేశ్, కుంభం కుమార్, బంగ్లా శ్రీనివాస్, గుర్రం శ్రీనివాస్, గొడుగు సంజీవ, ఒగ్గు రాజు, చిట్టిబాబు, గాదే రాజు, మారపల్లి ప్రసాద్, గుండె మల్లేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కపట నీతి తేటతెల్లం

లింగాలఘనపురం: కాంగ్రెస్ కపట నీతి తేటతెల్లమైందని, సీఎం రేవంత్‌రెడ్డి రైతులను నట్టేట ముంచుతున్నారని పలువురు బీఆర్ఎస్ నాయకులు ధ్వజమెత్తారు. 'రైతు భరోసా'పై కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పడాన్ని నిరసిస్తూ, బీఆర్ఎస్ అధినేత కేటీఆర్ పిలుపుమేరకు మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతులకు రూ.2లక్షల్లోపు రుణమాఫీ చేస్తామన్న సీఎం ఆ మాటా నిలుపుకోలేదన్నారు. ఈసారి రైతుబంధు నిధులను విడుదల లేదని తేల్చి చెప్పి రైతాంగాన్ని ప్రభుత్వం నట్టేట ముంచుతున్నారన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు చిట్ల ఉపేందర్‌రెడ్డి, ఏదునూరి వీరన్న, చౌదరపెల్లి శేఖర్, ఉడుగుల భాగ్యలక్ష్మి, కేలపు లక్ష్మీనారాయణ, గండి యాదగిరి, బెజ్జం చంద్రయ్య, ఎండీ జానీమియా, కేమిడి యాదగిరి, ఎడ్ల రాజు, కేమిడి వెంకటేశ్, గువ్వల రవి, గట్టగల్ల యాదయ్య, గట్టగల్ల శ్రీహరి, ఇటికల యాదగిరి పాల్గొన్నారు.

రైతు భరోసా పథకం అమలులో విఫలం

రఘునాథపల్లి: రైతు భరోసా పథకం అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో రాస్తారోకో చేశారు. సీఎం డౌన్ డౌన్, వద్దు.. వద్దురా.. కాంగ్రెస్ పాలన మాకు వద్దురా.. అంటూ నినాదాలు చేశారు. దీంతో కొద్దిసేపు రాకపోకలకు అంతరాయం కలగడంతో పోలీసులు చేరుకొని రాస్తారోకోను విరమింపజేశారు. జిల్లా యువజన నాయకుడు గూడ కిరణ్, మాజీ జడ్పీటీసీ సభ్యులు బానోత్ శారద, నాయకులు కావాటి యాదగిరి, ఉమ్మగోని ఉప్పల్లయ్య, రేసు కుమార్, రంజాన్, అక్రమ్, యాకన్న, సాదం కుమార్, పెద్ద గోని రాజు, ఇంగ్లే నర్సింగరావు, ఎడ్ల శ్రీకాంత్, గుగులోత్ రాజు, ఈశ్వర్, సతీష్ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

బచ్చన్నపేట : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని పీఏసీఎస్ చెర్మన్ పలిగళ్లు పూర్ణచందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోడిగం చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం బచ్చన్నపేట ప్రధాన కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు రాధ, మండల నాయకులు కనుకయ్య గౌడ్, వడ్డెపల్లి మల్లారెడ్డి, కొండి వెంకట్‌రెడ్డి, వేణుగోపాల్, కరుణాకర్‌రెడ్డి, రాజుగౌడ్ పాల్గొన్నారు.

పదవులకు రాజీనామా చేయాలి

చిల్పూరు: మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల ఇన్‌చార్జి జనగామ యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎడవెల్లి క్రిష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగాన్ని మోసం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు రైతాంగానికి క్షమాపణ చెప్పి, తక్షణమే వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లా యువజన నాయకుడు కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, చిల్పూర్ మార్కెట్ మాజీ డైరెక్టర్ బత్తుల రాజన్‌బాబు, మండల నాయకులు మంతెన రాజు, రంగు రవి, వేముల రవి, అలుగు అశోక్, గాలి ప్రవీణ్, నలిమెల రజినీకర్, దార అనిల్ పాల్గొన్నారు.

రఘునాథపల్లి: మండల కేంద్రంలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిల్పూరు: సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న మండల ఇన్‌చార్జి యాదగిరి, కృష్ణారెడ్డి

జీవో 29ను వెంటనే రద్దు చేయాలి

సంతోశ్‌నాయక్, సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు

జనగామ చౌరస్తా, అక్టోబర్ 20: కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 29ను వెంటనే రద్దు చేసి గ్రూప్-1 అభ్యర్థులకు న్యాయం చేయాలని సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోశ్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలో సంతోశ్ నాయక్ ఓ ప్రకటన విడుదల చేశారు. జీవో 29 వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ గ్రూప్-1 అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ప్రభుత్వంపై మండిపడ్డారు. నియామక పరీక్షలో ఆయా అభ్యర్థులకు ఓపెన్ కేటగిరిలో టాప్ ర్యాంకు వచ్చినా ఈ జీవో ప్రకారం వారిని రిజర్వేషన్ కేటగిరి పోస్టుల్లో మాత్రమే నియమిస్తారని, దానివల్ల రిజర్వేషన్ కేటగిరిలో పోటీపడే మరో అభ్యర్థికి ఉద్యోగం పొందే అవకాశం లేకుండా పోతుందని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో 55 తీసుకొచ్చి అన్నివర్గాల నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం చేసిందని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందని పేర్కొన్నారు. సివిల్స్ నియామకాలకు యూపీఎస్సీ అమలు చేస్తున్న విధానాన్ని రాష్ట్రంలో టీజీపీఎస్సీ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ రాజ్యాంగ పరిరక్షణ కోసం రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని సదస్సులు నిర్వహిస్తుంటే, తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నాడని విమర్శించారు. దళిత సామాజిక వర్గానికి చెందిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతోపాటు గిరిజన, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు నోరుమెదపకుండా ఉన్నారని ఎద్దేవా చేశారు. నిరుద్యోగుల ఎజెండాయే, తన ఎజెండా అన్న ప్రొఫెసర్ కోదండ రాం ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ అయ్యాక ఆయన గొంతు మూగబోయిందని ఆరోపించారు. ప్రొఫెసర్ కోదండరామ్, రియాజ్, నవీన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో వారు కోరుకున్న ఉద్యోగాలు వచ్చాయి కానీ నిరుద్యోగులకు రాలేదని విమర్శించారు.

పిల్లల్లో నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించాలి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

అవార్డు గ్రహీతలతో మాజీ మంత్రి దయాకర్‌రావు

దేవరుప్పుల, అక్టోబర్ 20: పిల్లల్లో నైపుణ్యాన్ని గుర్తించి ఆ దిశలో ప్రోత్సహిస్తే రాణిస్తారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్, శ్రీ ప్రగతి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న జాతీయ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో ఎర్రబెల్లి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తున్న ఈ రెండు ట్రస్ట్‌లు ప్రజ్ఞా వంతులను గుర్తించి జాతీయ అవార్డులు ఇచ్చి ప్రోత్సహించడంతో వారి లో మరింత పట్టుదల పెరుగుతుందన్నారు. తానూ ఎర్రబెల్లి ట్రస్ట్ పేర అనేక ప్రజాప్రయోజక కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. మంత్రిగా పాలకుర్తి నియోజకవర్గంలో మన సంస్కృతి, వారసత్వాన్ని, చరిత్రను ప్రపంచానికి చాటే దిశలో రామాయణం రాసిన వాల్మీకి నడయాడిన వల్మిడిలో యాదాద్రి తరహాలో సీతారామచంద్రస్వామి ఆలయాన్ని పునరుద్ధరించినట్లు పేర్కొన్నారు. మరోవైపు భాగవతం రాసిన మహాకవి పోతన స్వస్థలం బమ్మెరలో పోతన మందిరాన్ని నిర్మించి అక్షరభ్యాసానికి మరో బాసరలా తీర్చిదిద్దినట్లు చెప్పారు. ఘనచరిత్ర ఉన్న పాలకుర్తిలో ఆదికవి పాల్కురికి సోమనాథుడి స్థలపురాణ ప్రాశస్త్యాన్ని చూపుతూ అభివృద్ధి చేచేసినట్లు వివరించారు. ఆయా ప్రదేశాలతో కేసీఆర్ ప్రభుత్వంలో టూరిజం కారిడార్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-318996

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా పరామర్శ



ప్రకాశ్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా

జనగామ చౌరస్తా, అక్టోబర్ 20: జనగామ పట్టణంలోని ధర్మకంచ 13వ వార్డు బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ తోట సుభాష్ తండ్రి, తాపీ మేస్త్రీల సంఘం గౌరవ అధ్యక్షుడు తోట ప్రకాశ్(72) అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వెంటనే చేరుకొని ప్రకాశ్ మృతదేహంపై పూలమాలలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. సుభాష్‌తోపాటు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పల్లా పరామర్శించి ఓదార్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. స్థానిక వార్డు కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళా రాజు, బీఆర్ఎస్ పట్టణ నాయకులు ఊడ్గుల నర్సింహులు, తిప్పారపు విజయ్, గుర్రం నాగరాజు, రాజు రోడ్రిక్స్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియం..

మహేశ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కడియం

స్టేషన్ ఘన్‌పూర్: మండలంలోని రాఘవాపూర్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడి గంగుల మహేశ్ తల్లి గంగుల సుదేష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం మహేశ్ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, మహేశ్‌ను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శిరీష్‌రెడ్డి, జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, నగరబోయిన యాదగిరి, లక్ష్మారెడ్డి, నగరబోయిన శ్రీరాములు, మాజీ సర్పంచ్ దశరథం, పొలెపల్లి రంజిత్‌రెడ్డి, కందుల గట్టయ్య పాల్గొన్నారు.

సముద్రాల గౌడ సంఘం అధ్యక్షుడిగా నారాయణ

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 20 : మండలంలోని సముద్రాల గ్రామ కల్లుగీత కార్మిక గౌడ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. అధ్యక్షుడిగా వీరగోని నారాయణ, ఉపాధ్యక్షుడిగా సముద్రాల యాదగిరి, సభ్యులుగా కన్న రాజు, వీరగోని నవీన్, మురళి, ఎల్లగౌడ్, పరుశరాములు, రాజు ఎన్నికయ్యారు. నూతన కమిటీని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాస్కుల కిరణ్ అభినందించారు.

బుగులు వెంకటేశ్వర స్వామికి డీసీపీ పూజలు

కుటుంబంతో పూజలు చేస్తున్న డీసీపీ రాజమహేంద్రనాయక్

చిల్పూరు, అక్టోబర్ 20 : బుగులు వేంకటేశ్వరస్వామిని ఆదివారం జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ కుటుంబ సభ్యులతో దర్శించుకుని పూజలు చేశారు. అర్చకులు స్వామి వారి శేషవస్త్రము, ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఇన్‌చార్జి కార్యనిర్వహణాధికారి మోహన్‌బాబు, చిల్పూరు ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ కే మోహన్, ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

మంత్రాల్లేవు.. ఉన్నది సైన్సు మాత్రమే

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఐ దామోదర్‌రెడ్డి

జనగామ రూరల్, అక్టోబర్ 20: 'మంత్రం లేదు.. తంత్రంలేదు.. ఉన్నది సైన్సు మాత్రమే'నని జనగామ సీఐ దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పెంబర్తి మహాత్మా జ్యోతిబా పూలే బాలుర పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మంత్రాలు, మాయలు, యంత్రాల పేరుతో ప్రజల్లో పేరుకుపోయిన మూఢనమ్మకాలను తొలగించడం, శాస్త్రీయ దృక్పథాన్ని పెంచేందుకు జనవిజ్ఞాన వేదిక కృషి అభినందనీయమని అన్నారు. మంత్రాల పేరుతో అమాయకులను కొందరు ఆసరా చేసుకొని డబ్బులు దండుకుంటున్నారని తెలిపారు. మూఢనమ్మకాలపై అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. మంత్రాలపై ఎవరైనా పుకార్లు ప్రచారం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంఈవో రాజేందర్, పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి, జేవీవీ నాయకులు రవీందర్, ఆకుల శ్రీనివాసరావు, సాంబరాజు యాదగిరి, ఉమాదేవి, లక్ష్మణ్, చంద్రశేఖర్‌రావు, బాలరాజు, శ్రీనివాసచారి, కనకయ్య, సరస్వతి, ఆంజనేయచారి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రఘునాథపల్లి, అక్టోబర్ 20: మండలంలోని పత్తేషాపురంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రాష్ట్ర కిసాన్‌సెల్ ఉపాధ్యక్షుడు లింగాల సుభాష్‌రెడ్డి శనివారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సింగాపురం ఇందిర గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాలలు ఉంచి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నత్తనడకన 'ఎల్ఆర్ఎస్'

- కేవలం 1500 దరఖాస్తుల పరిశీలన
- ప్రత్యేక బృందాల సభ్యుల మధ్య సమన్వయ లోపం

వరంగల్, అక్టోబర్ 20 : గ్రేటర్ కార్పొరేషన్‌లో ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం) దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ నత్తనడక సాగుతోంది. స్థలాల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పిస్తూ ప్రకటన చేసినప్పటి నుంచి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు ఎదురుచూస్తున్నారు. గ్రేటర్‌లో సుమారు 90వేల దరఖాస్తులు ఉండగా, అందులో కేవలం 1500 దరఖాస్తులను మాత్రమే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అవి కూడా వివిధ దశల్లో ఉన్నాయి. పూర్తి స్థాయిలో డబ్బులు చెల్లించి ప్రొసీడింగ్‌లు తీసుకున్న వారు కేవలం 20 మంది మాత్రమే ఉండడం గమనార్హం. కార్పొరేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సుమారు 90వేల దరఖాస్తులను పరిశీలించి క్రమబద్ధీకరణకు క్లియరెన్స్ ఇచ్చేందుకు 12బృందాలను ఏర్పాటు చేశారు. కార్పొరేషన్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలకు చెందిన అధికారులను సభ్యులుగా నియమించారు. వీరి మధ్య సమన్వయం లేక పోవడంతో దరఖాస్తుల పరిశీలన ముందుకు సాగడం లేదు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 20 : సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ గుడిలోని విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని జాతీయ రహదారిపై విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ముత్యాలమ్మ విగ్రహాన్ని తన్ని కావాలనే ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని శివాజీ సర్కిల్ నుంచి బస్టాండ్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. సలీంపై వెంటనే చర్యలు తీసుకోకుంటే ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు అందె వేణు, మండల అధ్యక్షుడు కే.సదానందచారి, భజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ గోనెల రమేశ్, కోకన్వీనర్ జి.అరవింద్, జిల్లా సురక్షా ప్రముఖ్ ఇనుగాల గణేశ్‌రెడ్డి, కే.వేణు, పి.అనిల్, రడపాక ప్రదీప్, బూర్ల విష్ణు, కద్దుగాయ రమేశ్, ఎన్.అనిల్, గడ్డం కృష్ణమూర్తి, గ